జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ | సోమవారం 21 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 236 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# వీధి కుక్కల వీరంగం



### ప్రజల్లో భయాందోళన
### పట్టించుకోని అధికారులు – చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డి మండలంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. మండలంలోని హాజీపూర్ తాండ, హాజీపూర్, అడవి లింగల్, కొక్కొండ, కళ్యాణితో పాటు పలు గ్రామాల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో పెద్దల నుంచి పిల్లల వరకు ప్రజలంతా బెంబేలెత్తిపోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాల్లో అయితే రాత్రి, పగలు అనే తేడా లేకుండా కుక్కలు జనంపై దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలకు వెళ్లే చిన్నారులపై దాడులు చేస్తుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పిల్లలను స్కూళ్లకు పంపించాలంటేనే భయంగా ఉందని వాపోతున్నారు.రోడ్లపై ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై వెళుతున్న వారిని కుక్కలు వెంబడించి తరుముతున్నాయి. దీంతో వాహనదారులు - మిగతా2లో

## కోటాలపల్లిలో ఘనంగా గణపతి నిమజ్జనం

### భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఊరేగింపు..
### శాంతియుతంగా ముగిసిన వేడుకలు
### బ్యాండ్‌బాజాలు, డోలు సప్పుల నడుమ సందడిగా నిమజ్జనం



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలంలోని కోటాలపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ప్రారంభమైన - మిగతా2లో

## పిడుగుపాటుకు సేవాలాల్ ఆలయ గోపురంకు పగుళ్లు

### ఉరుములు.. మెరుపులతో గాంధారిలో భారీ వర్షం

**గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి )**
గాంధారి మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయ గోపురంపై పిడుగు పడటంతో నిర్మాణానికి తీవ్ర నష్టం వాటిల్లింది. పిడుగుపాటు ధాటికి గోపురానికి పగుళ్లు ఏర్పడి కొంతభాగం దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు.మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సేవాలాల్ ఆలయంపై పిడుగు పడిన విషయం తెలుసుకున్న భక్తులు, స్థానికులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆలయ గోపురం దెబ్బతినడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.





## ఇస్రోజీవాడిలో ఘనంగా చైతన్య యువజన సంఘం 80వ వార్షికోత్సవం

### అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్
### యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి..
### క్రీడలు, ఉద్యోగాలపై దృష్టి పెట్టాలి

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో చైతన్య యువజన సంఘం 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామస్తులు, యువత, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో - మిగతా2లో



## వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి లడ్డూ ప్రసాద వితరణ

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -20(ప్రజా జ్యోతి )**
విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఎల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతి లడ్డూ ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అన్ని గణేష్ మండపాలకు మట్టి గణపతి యొక్క లడ్డూ ప్రసాదాన్ని అందజేయడం జరిగిందని వారు అన్నారు.ఆయా మండపాల ద్వారా ఆయా కాలనీవాసులందరికీ ప్రసాదం చేరాలనే ఉద్దేశంతో ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఆ గణనాథుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని, ప్రజలందరూ పిల్లాపాపలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ సభ్యులు ఉన్నారు.



# పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు





ఎమ్మెల్యే భూపతి రెడ్డి
375 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు
ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రాష్ట్రంలో ప్రజా పాలన
సొంతింటి కల నెరవేరనున్న వేళ పేదోడి ముఖంలో చిరునవ్వు

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలన అందిస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతంగా పక్కా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 375 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే భూపతి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ. 18.75 కోట్ల విలువైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, గత పాలనలో పేదల అభివృద్ధిని విస్మరించారని ఎమ్మెల్యే విమర్శించారు. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహిళా సంఘాల ద్వారా అవసరమైన రుణ సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. మహిళలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తోందని, అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళల పేరుతో అమలు చేస్తున్నామని చెప్పారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయనిఇప్పటికే 80 శాతం ఇళ్ల నిర్మాణం సైతం పూర్తి చేసుకున్నారని ..మొదటి విడత కోటాలో మిగిలిన 375 మందికి పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ విడతలో అవకాశం దక్కని అర్హులైన వారికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల పైక్జిలులు ఇళ్లు నియోజకవర్గానికి రానున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా పక్కా ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, బాలరాజు, భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ సేవా సమితికి స్టీల్ ప్లేట్స్, గ్లాస్‌లు పంపిణీ చేసిన ఉపసర్పంచ్.



**రెంజల్, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా గ్రామాన్ని తీర్చిదిద్దాలని ఉద్దేశ్యం తో గ్రామంలో నిర్వహించే శుభకార్యాలకు అవసర నిమిత్తం ప్లాస్టిక్ పేపర్ ప్లేట్ తగ్గించి స్టిల్ ప్లేట్లతో కార్యక్రమం చేపట్టాలని ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు వద్దు స్టిల్ ప్లేట్లు ముద్దు అనే నినాదంతో గ్రామ ఉపసర్పంచ్, మండల ఉప సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు శీలం మానస రాకేష్ రెడ్డి సొంత నిధులతో 200 స్టీల్ ప్లేట్స్, 50 వాటర్ గ్లాసులు శివాజీ సేవా సమితి సభ్యులకు వితరణ చేపట్టి ఔనత్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా చీలం మానస రెడ్డి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లలో ఆహారం తీసుకొని అనారోగ్యం పాలు అవుతున్న నేపథ్యంలో తన వంతు సహకారం లో భాగంగా స్టిల్ ప్లేట్లు, వాటర్ గ్లాసులు పంపిణి చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవాసమితి సభ్యులు గుజ్జుల దినేష్, పోతరాజు ప్రభాకర్, అల్లకొండ సందీప్, షికారి సాయిలు, లోలపు ప్రసాద్, పాలక సభ్యులు సంతోష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు లోలపు ఓడ్డన్న, దేవాదాయ కమిటీ అధ్యక్షులు మెట్టు రంజిత్ కుమార్, ఆర్మూర్ గణేష్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాజు, బోయ రాజు , తదితరులు ఉన్నారు.

# ఒకే ఊరు.. ఒకే వినాయకుడు..
# తిర్మాన్‌పల్లి గ్రామస్తుల ఐక్యత అభినందనీయం

గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తా: ఎమ్మెల్యే భూపతి రెడ్డి
గణేశ్ మండపంలో ఎమ్మెల్యే పూజలు



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఒకే చోట మట్టి వినాయకుడిని ప్రతిష్టించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలం తిర్మాన్‌పల్లి గ్రామంలో 'ఒకే ఊరు.. ఒకే వినాయకుడు' అనే నినాదంతో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆదివారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా కలిసి ఒకే మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం ద్వారా ఐక్యత, సోదరభావం, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటారని అన్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా పండుగను నిర్వహించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. తిర్మాన్‌పల్లి గ్రామంపై తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో కూడా తిర్మాన్‌పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, వినాయక మండలి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, భాస్కర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు జనార్దన్, పొలసాని శ్రీనివాస్, అంబర్ సింగ్, సంజయ్ రెడ్డి, నరేష్, బాలరాజు, ఆయా గ్రామాల ప్రజలు, వినాయక మండలి నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ

. . . వైశ్య సంఘం గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** వైశ్య సంఘం వినాయక మండపాల్లో నిర్వహించే స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గంజ్ లో గల పట్టణ వైశ్య సంఘంలో "ప్రసాద్ పార్టీ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు నడపడంలో వైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. వైశ్యులంతా ఏకతాటిపై నడిచి ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 55?సంవత్సరాలుగా తాను ప్రసాద్ పార్టీకి హాజరవుతున్నానని గుర్తు చేశారు. యువజన సంఘం కమిటీ వినాయకుని ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. సంఘంలో 82?ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరింత అద్భుతంగా ఉత్సవాలని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సేవా సంఘం గణేష్ మండలి అధ్యక్షుడు శివకుమార్ గుప్తా, పట్టణ వైశ్య సంఘం ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మోటూరి మురళి గుప్తా, అర్వపల్లి పురుషోత్తం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ఆయా అనుబంధ సంఘ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడిలో ఘనంగా చైతన్య యువజన సంఘం 80వ వార్షికోత్సవం

-మొదటిపేజీ తరువాయి

హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**గణేశుడికి ప్రత్యేక పూజలు**

అన్నప్రసాద కార్యక్రమానికి ముందు గణేశుడి విగ్రహానికి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్ పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘ సభ్యులతో కలిసి సీఐ శ్రీధర్ గౌడ్ స్వయంగా ప్రజలకు భోజనాలు వడ్డించారు.

**ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం**

కార్యక్రమానికి హాజరైన ప్రజలతో సీఐ శ్రీధర్ గౌడ్ మమేకమయ్యారు. స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించడంతో పాటు ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పోలీసు అధికారి ప్రజలతో కలిసి సాధారణ వ్యక్తిగా భోజనం చేయడం, యువతతో ఆత్మీయంగా మాట్లాడటం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, సంఘ సభ్యులు సీఐ శ్రీధర్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు.

**యువత సమాజ సేవలో ముందుండాలి**

ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ యువత కేవలం ఉత్సవాలు, వేడుకల నిర్వహణకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని, యువత ఐక్యంగా ముందుకు సాగితే గ్రామంలో అనేక మంచి కార్యక్రమాలను చేపట్టవచ్చని తెలిపారు.
యువతలో సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం, ప్రజలకు ఉపయోగపడే



కార్యక్రమాలు నిర్వహించడం, పేద విద్యార్థులకు సహకారం అందించడం వంటి సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని సూచించారు.

**ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి**

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం యువజన సంఘాల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సీఐ సూచించారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అనేక మందికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.

**క్రీడలపై ప్రత్యేక దృష్టి**

యువత క్రీడలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఐ శ్రీధర్ గౌడ్ సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యువజన సంఘాలు ముందుకు రావాలని సూచించారు.

**ప్రభుత్వ ఉద్యోగాల కోసం కృషి చేయాలి**

యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఐ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో క్రమశిక్షణతో చదువుతూ నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించేందుకు సంఘాలు కూడా ముందుకు రావాలని అన్నారు.

**80 ఏళ్లుగా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం**

చైతన్య యువజన సంఘం 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎనిమిది దశాబ్దాలుగా సంఘం కార్యకలాపాలను కొనసాగిస్తూ యువతను ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడంతో పాటు గ్రామంలో సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు సంఘం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. యువతను విద్య, క్రీడలు, సామాజిక సేవ వైపు ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు లోకోటి ప్రశాంత్, రాజశేఖర్, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రతాప్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామ యువత, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. సంఘ సభ్యుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మన గుండారం వీడియో సాంగ్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

గ్రామం అందాలను వర్ణిస్తూ వీడియో సాంగ్
నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామానికి చెందిన యువకులు గ్రామం యొక్క అందాలు, విశిష్టతను తెలుపుతూ.. రూపొందించిన వీడియో సాంగ్ ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ దీపక్ రెడ్డి ల నేతృత్వంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువకులు అన్ని రంగాల్లో రాణించాలని సూచిస్తూ.. వీడియో సాంగ్ ను తిలకించారు. గ్రామం యొక్క విశిష్టత, ప్రకృతి అందాలు, గ్రామ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా కలయికతో ఉన్న పాటను అద్భుతంగా చిత్రీకరించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాట రచయిత రాజలింగం, కొరియోగ్రాఫర్ రవి, మరియు ఎడిటింగ్, మైకేల్, నృత్యం, బృందం సభ్యులు, రవి , సుభాష్, సింగర్ కమిటీల నందకిషోర్,నిర్మాత సర్పంచ్ గంగారాం,దీపక్ రెడ్డి, పాలకవర్గం, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు సెల్‌ఫోన్లు పేలాయి.. ఇద్దరు రైతులకు గాయాలు

**పత్తి చేనులో పనులు చేస్తుండగా ఘటన..**
**ఎడ్లబండిపై బీటీ రోడ్డుకు.. 108లో ఆస్పత్రికి తరలింపు**



**గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** పిడుగుపాటుకు ఇద్దరు రైతులు గాయపడిన ఘటన గాంధారి మండలంలోని బొప్పాజివాడి గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బొప్పాజివాడికి చెందిన మేకల సూర్యకాంత్, బూర్గుల్ గ్రామానికి చెందిన గైని శంకర్ పత్తి చేనులో వ్యవసాయ పనులు చేస్తున్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం ప్రారంభమైంది. వర్షం నుంచి తప్పించుకునేందుకు ఇద్దరూ గొడుగులు పట్టుకుని ఒకే చోట నిల్చున్నారు. ఇంతలో వారి సమీపంలో భారీ శబ్దంతో పిడుగు పడింది. దీంతో పిడుగు ప్రభావానికి ఇద్దరూ అక్కడికక్కడే కుప్పకూలి స్పృహ కోల్పోయారు. వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు కూడా పేలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన చుట్టుపక్కల రైతులు వెంటనే స్పందించి గాయపడిన ఇద్దరినీ ఎడ్లబండిపై సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని బీటీ రోడ్డు వరకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి 108 అంబులెన్స్‌లో గాంధారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# హనుమాన్ గణేష్ మండలి వద్ద మహా అన్నదానం

**రెండు రోజులుగా ముగ్గుల పోటీలు.. విజేతలకు బహుమతులు**





**బీర్కూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

అలాగే గత రెండు రోజులుగా మండలి ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విజేతలకు మండలి సభ్యుల ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు ఉప సర్పంచ్ కృష్ణ,భాను ప్రసాద్, ఆకాష్, రవి, నర్సారెడ్డి, కృష్ణ మరియు గ్రామ పెద్దలు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లాభన మహిళల హస్తకళలకు ఐఏఎస్ అధికారి ఫిదా

**టి.వెంకటేష్ ప్రశంసలు.. పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన తహసీల్దార్ రేణుక చౌహాన్**





**గాంధారి, సెప్టెంబరు 20 (ప్రజాజ్యోతి)** లాభన మహిళలు రూపొందిస్తున్న హస్తకళలు అద్భుతంగా ఉన్నాయని తమిళనాడు రాష్ట్ర చేనేత, హస్తకళలు, వస్త్ర, ఖాదీ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టి.వెంకటేష్ కొనియాడారు. ఆదివారం గాంధారి మండలం బీర్మల్‌తండాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లాభన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల హస్తకళలు, విభిన్న డిజైన్లను పరిశీలించారు. మహిళల కళానైపుణ్యాన్ని అభినందించారు. ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని లాభన మహిళలు హస్తకళల తయారీలో ప్రతిభ కనబరుస్తున్నారని వెంకటేష్ అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ అద్భుతమైన కళాఖండాలను రూపొందించడం అభినందనీయమన్నారు. హస్తకళలను పరిశీలించిన అనంతరం మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. తండాకు చేరుకున్న ఐఏఎస్ అధికారి టి.వెంకటేష్‌కు గాంధారి తహసీల్దార్ రేణుక చౌహాన్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కలిసి తహసీల్దార్ రేణుక చౌహాన్ లాభన మహిళల హస్తకళలను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు హ్యాండ్లూమ్‌తో ప్రత్యేకంగా రూపొందించిన అందమైన ఫ్రేమ్‌ను వెంకటేష్‌కు జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండ సర్పంచ్ సేవంత-జామునదాస్,మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు గోతి దర్బార్‌తో పాటు స్థానిక మహిళలు, పెద్దలు, యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపూర్‌లో రాఘవాపూర్ రాయల్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలో రాఘవ పూర్ రాయల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి అన్నప్రసాద దాత మంద రవీందర్ నిలిచి తన వంతు సహకారాన్ని అందించారు. గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యతా భావం మరింత బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ పాల్గొని అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. అనంతరం రాఘవపూర్ రాయల్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు, గ్రామ ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాద దాత మంద రవీందర్‌ను రాఘవాపూర్ రాయల్స్ యూత్ సభ్యులు అభినందించారు. సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించడం, యువత సమష్టిగా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవాపూర్ రాయల్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ కాలనీలో అన్నశాంతి కార్యక్రమం




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఆదివారం గణేష్ మండపం వద్ద అన్నశాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీ వాసులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు, స్థానికులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఉత్సవ కమిటీ సభ్యులు టీ షర్టులు ధరించి కార్యక్రమాన్ని చేశారు. అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలో మున్నూరు కాపు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఇటీవల రామారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, రాష్ట్ర సెక్రటరీ నీలం నర్సింలు,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రామారెడ్డి మండల నూతన కార్యవర్గం మండల అధ్యక్షులు ల్యాగల మహిపాల్, ప్రధాన కార్యదర్శి బండి లింగం, గౌరవ అధ్యక్షులు చెన్నం శెట్టి రమేష్ , మండల ఉపాధ్యక్షులు ఇసాయిపేట బైరయ్య ప్రచార కార్యదర్శి కడెం సాయి కుమార్, వీరందరినీ ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల గంగాధర్,మాజీ సర్పంచులు ముల్కరాజు , రాజు,రవి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మామిండ్ల లింగం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం నర్సింలు గారు మాట్లాడుతూ...! రామారెడ్డి మండలం లోని గ్రామాల అభివృద్ధితో పాటు మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు.ఐక్యతే బలం అభివృద్ధే లక్ష్యం మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి ముందడుగు వేయాలని అన్నారు.

# యువసేన యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ని యువసేన యూత్ ఆదివారం ఘనంగా యువజన సంఘ సభ్యులు గణేష్ మండపం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని గణపతి యొక్క కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకోవడం జరిగింది. యువసేన యూత్ అధ్యక్షుడు గాండ్ల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎర్ర శీను, గౌరవాధ్యక్షుడు బండకింది రమేష్ పూజారి జంగం బాల ప్రసాద్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురడి రెడ్డి కాపు సంఘం గణపతి వద్ద ప్రత్యేక పూజలు అన్నదానం





**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో గురడి రెడ్డి కాపు సంఘం గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం భక్తులు గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎల్లమ్మ చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య




**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సిరికొండ గ్రామానికి చెందిన పారిపల్లి సాయి కుమార్ (32) స్థానిక ఎల్లమ్మ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటన వివరాలు ఆదివారం సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో సాయి కుమార్ ఎల్లమ్మ చెరువులోకి దూకడాన్ని గమనించిన స్థానికులు, గ్రామస్తులు వెంటనే చెరువులోకి దిగి ఆయనను బయటకు తీశారు. అనంతరం హుటాహుటిన ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, మార్గమధ్యలోనే సాయి కుమార్ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు/దరఖాస్తు మేరకు సిరికొండ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. యువకుడి అకాల మరణంతో సిరికొండ గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

# జన్మదిన ప్రకారం వినాయక నిమజ్జనాలు పూర్తి చేయాలి



**ముప్కాల్,ప్రజాజోతి సెప్టెంబర్ 20** ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో సమావేశం ముప్కాల్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, వివిధ వినాయక యువజన సంఘాల ప్రతినిధులు, అన్ని కులాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక నిమజ్జనాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జన్మదిన ప్రతిష్ఠించిన తేదీ ప్రకారం అమావాస్య రాకముందే 11 రోజులలోపు అన్ని వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గ్రామంలోని ప్రజలందరూ కలిసికట్టుగా సహకరించాలని సూచించారు.హిందూ సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సమావేశానికి హాజరైన పండితులు సూచించారు. నిమజ్జన సమయంలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరస్పర సహకారంతో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో ముప్కాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిరణ్ పాల్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, అన్ని కులాల పెద్ద మనుషులు, వివిధ వినాయక యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల వీరంగం

-మొదటిపేజీ తరువాయి

అదుపుతప్పి కిందపడి ప్రమాదాలకు గురవడమే కాకుండా, కుక్కకాటుకు గురైన ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యపై సంబంధిత గ్రామ సర్పంచుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఉన్న వీధి కుక్కలను గుర్తించి వాటిని అదుపులోకి తీసుకోవాలి. పశుసంవర్ధక శాఖ వైద్యులు, సిబ్బంది ద్వారా కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు (మగ కుక్కలకు వెసెక్టమీ, ఆడ కుక్కలకు ఓవరియో హిస్టరెక్టమీ) చేయించడంతో పాటు యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు వేయించి వాటి సంతతిని నియంత్రించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.కానీ కుక్కలను చంపడం సాధ్యం కాదనే కుంటి సాకు చెప్పి అధికారులు, ప్రజాప్రతినిధులు చేతులెత్తేస్తున్నారని, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మండలంలో వేల సంఖ్యలో, ఒక్కో గ్రామంలో వందల సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయని, ఇకనైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి కుక్కల దాడుల నుంచి తమను రక్షించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# క్వినాజోలినోన్‌లపై పరిశోధనకు పీహెచ్‌డీ సిఫారసు

**ఔషధ రసాయన శాస్త్రంలో ఉపయోగపడే సమ్మేళనాలపై బానోత్ ఉదయశ్రీ పరిశోధన**



**గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి )** తెలంగాణ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధన చేస్తున్న గిరిజన విద్యార్థిని బానోత్ ఉదయశ్రీ పీహెచ్‌డీకి అర్హత సాధించారు. డాక్టర్ బి. సాయిలు పర్యవేక్షణలో 'క్వినాజోలినోన్ సమ్మేళనాల రూపకల్పన, తయారీ, వాటి ఔషధ గుణాల మూల్యాంకనం' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు.పరిశోధనలో భాగంగా రూపొందించిన క్వినాజోలినోన్ సమ్మేళనాలు భవిష్యత్తులో కొత్త ఔషధాల తయారీతో పాటు ఔషధ రసాయన శాస్త్ర రంగంలో ఉపయోగపడే అవకాశాలున్నాయని అధ్యాపకులు తెలిపారు.ఉదయశ్రీ పరిశోధనకు సంబంధించిన మౌఖిక పరీక్షకు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ పి. రామచందర్ బాబు పరీక్షకుడిగా హాజరయ్యారు. పరిశోధనకు సంబంధించిన పలు అంశాలపై ఆమెను ప్రశ్నించగా, ఉదయశ్రీ సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఆమె సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రొఫెసర్ రామచందర్ బాబు పరిశోధన నాణ్యతను ప్రశంసిస్తూ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేయాలని సిఫారసు చేశారు.ఈ సందర్భంగా అధ్యాపకులు ఉదయశ్రీని అభినందించారు. ఆమె పరిశోధన భవిష్యత్తులో ఔషధ రసాయన శాస్త్ర రంగానికి మరింతగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# ఇస్రోజీవాడిలో ఘనంగా శ్రీపతి బాలల సంఘం 6వ వార్షికోత్సవం

**దప్పు చప్పుళ్లు, భజనలతో వినాయకుడి శోభాయాత్ర -- ఘనంగా నిమజ్జనం**





**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీపతి బాలల సంఘం ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు.
వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని శ్రీపతి బాలల సంఘం సభ్యులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దప్పు చప్పుళ్లు, భజనలు, జై గణేష్ నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వినాయకుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ప్రధాన వీధుల గుండా భక్తుల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో బాలలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు.
శ్రీపతి బాలల సంఘం 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. బాలల సంఘం సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు.
ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు కార్యక్రమంలో పాల్గొని బాలల సంఘం సభ్యులను అభినందించారు. గ్రామంలో ఐక్యత, స్నేహభావం, ఆధ్యాత్మికతను పెంపొందించేలా యువత, బాలల సంఘాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం బాలల సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు కలిసి వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.
ఈ కార్యక్రమంలో శ్రీపతి బాలల సంఘం సభ్యులు, యువత, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నిట్ ఫలితాలలో ఆణిముత్యం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** నిట్ ఫలితాల లో రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన పోసాని పెట్ గ్రామానికి చెందిన విద్యార్థి టంకరి శ్రీజ/రాజేందర్ ల కూతురు నీట్ ఫలితాలలో 2501 ర్యాంక్ సాధించి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో సీట్ సాధించడం జరిగింది. ఈ యొక్క విజయం పై తల్లిదండ్రులు,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఇస్రోజీవాడిలో ఘనంగా ఇరుముడి చిత్రం ప్రదర్శన

**ఫ్రెండ్స్ యూత్ 14వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం**

**భారీగా తరలివచ్చిన మహిళలు, యువత, గ్రామ ప్రజలు**





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి గ్రామంలోని వినాయక మండపం వద్ద ఇరుముడి చిత్రాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సమష్టిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.
వినాయక మండపం వద్ద భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి ఇరుముడి చిత్రాన్ని ప్రదర్శించడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. చిత్రం ప్రదర్శన ప్రారంభం నుంచే గ్రామంలోని మహిళలు, యువకులు, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో వినాయక మండపం వద్దకు చేరుకున్నారు. కుటుంబ సమేతంగా తరలివచ్చిన గ్రామ ప్రజలు ఎంతో ఆసక్తిగా చిత్రాన్ని వీక్షించారు. దీంతో వినాయక మండపం పరిసర ప్రాంతం ప్రజలతో కిక్కిరిసిపోయింది.
ఫ్రెండ్స్ యూత్ 14వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమం యువతలో ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, అందరూ కలిసి ఆనందంగా పాల్గొనేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు. ఈసారి వినాయక ఉత్సవాల సందర్భంగా ఇరుముడి చిత్రాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.
వినాయక మండపం వద్ద చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడంతో చిన్నారులు, యువతతో పాటు మహిళలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై చిత్రాన్ని వీక్షించడం విశేషంగా నిలిచింది. గ్రామంలో పండుగ వాతావరణానికి మరింత శోభ చేకూరేలా ఈ కార్యక్రమం సాగింది. చిత్ర ప్రదర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలు క్రమశిక్షణతో కార్యక్రమాన్ని వీక్షించేలా యువత సభ్యులు సహకరించారు.
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. యువత సమాజంలో కీలక పాత్ర పోషించాలని, గ్రామంలో ఐక్యతను పెంపొందించే విధంగా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గత 14 సంవత్సరాలుగా ఐక్యంగా ఉంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. యువతను సన్మార్గంలో నడిపించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.
వినాయక ఉత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి చిత్రం ప్రదర్శనతో గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. కార్యక్రమానికి హాజరైన మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు ఫ్రెండ్స్ యూత్ సభ్యులను అభినందించారు. వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువత సభ్యులు చురుకుగా పాల్గొని తమ సహకారాన్ని అందించారు.
ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ పెద్దలు, వినాయక మండపం నిర్వాహకులు, మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో స్నేహభావం, ఐక్యతను పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# బోర్లు, కేబుల్ వైర్ల చోరీకి చెక్.. ఇద్దరు అరెస్ట్



**బీర్కూర్, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని వీరాపూర్ గ్రామ శివారులో 21 బోర్ల వద్ద కేబుల్ వైర్లను కట్ చేసి దొంగిలించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైతుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు చోరీకి పాల్పడిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. విచారణలో నిందితులు బోర్ల వద్ద కేబుల్ వైర్లను కట్ చేసి దొంగిలించినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన కేబుల్ వైర్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. బోర్ల కేబుల్ వైర్లు చోరీకి గురవుతుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పోలీసులు చేపట్టిన చర్యలతో చోరీలకు అడ్డుకట్ట పడుతుందని రైతులు పేర్కొన్నారు. వ్యవసాయ బోర్లు, విద్యుత్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు రైతులకు సూచించారు.

# కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నేడు ప్రజావాణి



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నేడు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కామారెడ్డి మండల ఎంపీడీవో హేబ్సిబ రాణి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా ఉంటుందని ఎంపీడీవో పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్, పింఛన్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు తమ దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలను సంబంధిత వివరాలతో దరఖాస్తు రూపంలో ప్రజావాణిలో సమర్పించాలని కోరారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో హేబ్సిబ రాణి తెలిపారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు

# కోటాలపల్లిలో ఘనంగా గణపతి నిమజ్జనం

-మొదటిపేజీ తరువాయి

నిమజ్జన కార్యక్రమం ఆదివారం రాత్రి వరకు కొనసాగింది. గ్రామంలోని వివిధ గణపతి మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళాలు, బ్యాండ్‌బాజాలు, డోలు సప్పుల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. గణపతి నిమజ్జన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, యువకులు, చిన్నారులు, గణపతి మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ భక్తులు ఉత్సాహంగా నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఊరేగింపుతో కోటాలపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతికి వీడ్కోలు పలికారు. జిల్లా పోలీసు శాఖ సూచనల మేరకు డీజేలకు అనుమతి లేకపోవడంతో డీజేలకు బదులుగా బ్యాండ్‌బాజాలు, డోలు సప్పులతోనే నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయినప్పటికీ భక్తుల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గకుండా సంప్రదాయ పద్ధతిలో నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గణపతి మండపం నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. కోటాలపల్లి గ్రామంలో ఈ ఏడాది మొత్తం ఎనిమిది గణపతి విగ్రహాలను వివిధ మండపాల్లో ప్రతిష్ఠించారు. నిమజ్జన కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాన్ని మొదటగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం మిగతా గణపతి విగ్రహాలను సీరియల్ ప్రకారం ఒక్కొక్కటిగా ఊరేగింపుగా తరలించి నిమజ్జనం చేశారు. ప్రతి మండపం వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం గణపతిని నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ పాల్గొని గణపతి మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలోని అన్ని గణపతి మండపాల నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు సంయమనం పాటించారు. వివిధ గణపతి మండపాల నిర్వాహకులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పరస్పరం సహకరించుకోవడంతో నిమజ్జన కార్యక్రమం ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. గణపతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన మండపాల నిర్వాహకులను గ్రామ ప్రజలు అభినందించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడికి ఆదివారం ఘనంగా వీడ్కోలు పలకడంతో కోటాలపల్లి గ్రామంలో పండుగ వాతావరణం ముగిసింది. భక్తులంతా వచ్చే ఏడాది మరింత వైభవంగా గణపతి ఉత్సవాలను నిర్వహించాలని ఆకాంక్షిస్తూ గణపతికి వీడ్కోలు పలికారూ

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేశుని పూజలు



**బీర్కూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కిష్టాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణేశుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు, భక్తులు కుటుంబ సమేతంగా గణేష్ మండపానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. గణనాథుడికి కొబ్బరికాయలు, పుష్పాలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విఘ్నాలు తొలగించి గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని గణేశుడిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్నూరు కాపు సంఘం సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా మండపం పరిసర ప్రాంతాల్లో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సన్నపల్లిలో ఘనంగా వినాయక పూజా కార్యక్రమాలు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వినాయక ప్రతిష్ఠాపన అనంతరం ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులు గణనాథుడిని దర్శించుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వినాయక ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాసమొల్ల రవి ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని కొలుస్తూ, గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ గణేష్ ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# ఉద్యోగులకు డీఏలు ప్రకటించి, పీఆర్‌సీ అమలు చేయాలి

## : ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు డిమాండ్లు



**ఖానాపూర్** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తోందని, వెంటనే డీఏలు ప్రకటించి నూతన పీఆర్‌సీని అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖానాపూర్‌లో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగిపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ధరల సూచీ ప్రకారం చెల్లించాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలు ఏకంగా ఆరు పెండింగ్‌లో ఉండటం అన్యాయమ న్నారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో పీఆర్‌సీ నివేదికను తెప్పించు కోవడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశా ల్లోనే పీఆర్‌సీ డీఏలను ప్రకటించాలని స్పష్టం చేశారు. వీటితో పాటు, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్ముకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన రాజ్యాంగబద్ధ హక్కులను పరిష్కరించని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఏకమై పోరాటాలు, ధర్నాలు తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా రాజేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కోశాధికారి రవినాయక్ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం నుంచి మాత్రమే విశ్రాంతి.. స్నేహానికి మాత్రం కాదు

## కాలం మారినా.. సింగరేణి స్నేహబంధం చెదరలేదు

## నాటి జ్ఞాపకాలతో మరోసారి ఒక్కటైన విశ్రాంత ఉద్యోగులు



**మంచిర్యాల :** ఒకే గనిలో పనిచేసిన రోజులు.. ఒకే సంస్థలో కలిసి చెమటోడ్చిన అనుభవాలు.. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలిచిన స్నేహబంధాలు.. ఉద్యోగ విరమణతో విధులకు దూరమైనా ఆ అనుబంధాలు మాత్రం దూరం కాలేదు. కాలం గడిచినా, వయసు పెరిగినా నాటి స్నేహితుల మధ్య ఆత్మీయత అలాగే కొనసాగుతోంది. దీనికి నిదర్శనంగా పాత మంచిర్యాలకు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఆదివారం మరోసారి ఒకచోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ ఆత్మీయంగా గడిపారు. సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం సేవలందించి విశ్రాంత ఉద్యోగులుగా కొనసాగుతున్న పాత మంచిర్యాలకు చెందిన పలువురు మాజీ ఉద్యోగులు ఆదివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఎన్నో ఏళ్ల క్రితం కలిసి పనిచేసిన రోజుల్ని గుర్తుచేసుకున్నారు. ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలు, సహచరులతో కలిసి గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ నెల 9న మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నస్పూర్ "సింగరేణి గార్డెన్స్ " లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా విశ్రాంత ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే. ప్రతి విశ్రాంత ఉద్యోగికి శాలువా కప్పి సత్కరించడంతో పాటు, భార్యాభర్తల ఫొటోతో కూడిన మెమెంటోను అందజేసి ఆత్మీయంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో పాత మంచిర్యాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు కూడా పాల్గొని ఎంతో ఆనందించారు. అదే ఆత్మీయతను కొనసాగిస్తూ ఆదివారం పాత మంచిర్యాలలో మరోసారి సమావేశమైన విశ్రాంత ఉద్యోగులు, ఆత్మీయ సమ్మేళనంలో అందుకున్న మెమెంటోలను తమతో తీసుకొచ్చారు. ఒక్కొక్కరిని పేరుపేరునా పిలిచి శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందిస్తూ మరోసారి ఆత్మీయంగా గౌరవించుకున్నారు. దీంతో కార్యక్రమ ప్రాంగణం అంతా ఆత్మీయ పలకరింపులు, నవ్వులు, నాటి జ్ఞాపకాలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు తమ సింగరేణి ఉద్యోగ జీవితంలోని మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అప్పట్లో కలిసి పనిచేసిన సహచరులు, విధుల్లో ఎదురైన అనుభవాలు, కష్టసుఖాల్లో ఒకరికొకరు అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలు గడిచినా తమ మధ్య ఉన్న స్నేహబంధం ఏమాత్రం తగ్గలేదని, ఇలాంటి ఆత్మీయ సమావేశాలు తమకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. "ఉద్యోగం నుంచి మాత్రమే విశ్రాంతి.. స్నేహానికి మాత్రం కాదు" అన్నట్టుగా సాగిన ఈ ఆత్మీయ కలయిక అందరి హృదయాలను తాకింది. వయసును మరిచి నాటి సహచరులంతా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి గడపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెమెంటోల రూపంలో అందుకున్న గుర్తులను మరోసారి పరస్పరం సన్మానించుకోవడం ద్వారా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు పానుగంటి పోచయ్యతో పాటు జిల్లా సంఘం ప్రతినిధులు, సన్మాన గ్రహీతలైన విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.



**జన్నారం :** జన్నారం మండల కేంద్రం లోని జ్యోతి గార్డెన్‌లో ఆదివారం రోజున ఇటీవల రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్ సి టి చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని విద్యార్థి జీవితంపై ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థుల భవితకు, దేశ భవిష్యత్తుకు గురువే మార్గదర్శి అని కొనియాడారు. అటువంటి గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సన్మాన గ్రహీతలు మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలంగాణ యూనివర్సిటీ డాక్టర్ బోర్లకుంట రాజయ్య నేత,జిల్లా స్థాయి ఉత్తమ పాఠశాల చింతగూడ కు చెందిన కామెర శంకర్, ఉత్తమ ఉపాధ్యాయులు బాదావత్ ప్రకాష్ నాయక్ ,దుర్గం భూమన్న జాడి రాజలింగం లతో పాటు నేతకాని కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న, జిల్లా అధ్యక్షులు రామటంకి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటయ్య ,నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ సీనియర్ నాయకులు జనుగురి మల్లయ్య, దుర్గం నందయ్య అల్లూరి వినోద్ దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 108 రకాల స్వీట్లు, 108 ప్రసాదాలతో గణనాథుడికి ఘన నైవేద్యం



**మంచిర్యాల,** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ సృష్టి ఎంక్లేవ్ అపార్ట్‌మెంట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అనంతరం 108 రకాల స్వీట్లు, 108 రకాల ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ కాలనీవాసులు భక్తిశ్రద్ధల తో గణనాథుడిని పూజించి, ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో పేరం రాజయ్య--జోత్న్న దంపతులు, న్యాయవాది అలేఖ్య నటేశ్వర్, ఎథిక్ అకాడమీ యాజమాన్యం, పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సతీష్‌రావు, చౌదరి, రాజగోపాల్‌తో పాటు మహిళలు, చిన్నారులు, కాలనీవా సులు తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సామూహికంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను కాలనీవాసులు అభినందించారు.

# కేసీఆర్‌కు రెవెన్యూ నోటీసులు

**హైదరాబాద్ :** కేసీఆర్ ఫామ్‌హౌస్ కేంద్రంగా ఉన్న ఎర్రవల్లి భూముల వివాదంలో విచారణ ప్రారంభమయింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించడంతో రెవెన్యూ యంత్రాంగం వేగంగా రంగంలోకి దిగింది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో వివాదంలో ఉన్న సుమారు 385 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములు ఎంతమేర కలిసి ఉన్నాయో 30 రోజుల్లోగా తేల్చాలని అసెంబ్లీ వేదికగా సీఎం ఆదేశించిందున , గురువారం సిద్దిపేట జిల్లా మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేకంగా సమావేశమై సంబంధిత రెవెన్యూ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారుఈ క్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని సర్వే నంబర్లు, పాత పహాణీలు, భూముల రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ప్రభుత్వ సీలింగ్ లేదా అసైన్డ్ భూముల రికార్డులను అధికారులు సమగ్రంగా బేరీజు వేశారు. వివాదాస్పద భూములపై క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను రెవెన్యూ బృందాలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నాయి. రికార్డుల ప్రాథమిక పరిశీలన పూర్తయిన వెంటనే, సర్వే నిర్వహణకు ముందు చట్టబద్ధంగా కేసీఆర్‌తో పాటు సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. భూ సర్వే చట్టం ప్రకారం నోటీసులు అందజేసి, వారి సమక్షంలోనే సర్వేయర్లతో కలిసి సరిహద్దులను కొలవాలని నిర్ణయించారు. నోటీసుల వ్యవహారంపై లీగల్ అంశాలను పరిశీలిస్తున్న యంత్రాంగం, ఒకటి రెండు రోజుల్లోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ప్రతినిధులకు లేదా కేసీఆర్‌కు నేరుగా నోటీసులు అందజేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ భూముల చిట్టాను బయటపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నెల రోజుల గడువు విధించి నేరుగా క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించడంతో ఈ వ్యవహారం రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ సర్వేలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే ప్రభుత్వం ఎలాంటి చర్యలకు దిగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్ లైన్ క్లాసులు

## ఐటీ, విద్యా సంస్థలకు పోలీసుల సూచనలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల అంచనాలు, గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక ట్రాఫిక్ అడ్వైజరీ ఇచ్చారు. ఈనెల 25వ తేదీ వరకు వాతావరణ పరిస్థితులు, నిమజ్జన ఊరేగింపుల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, సంస్థలు తమ ఉద్యోగులకు వీలైనంత వరకు మధ్యాహ్నం 2 గంటల తర్వాత దశలవారీగా ఎర్లీ లాగౌట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించాలని కోరారు. భారీ వర్షాలు, వినాయక నిమజ్జన ఊరేగింపుల సమయంలో రోడ్లపై ప్రయాణం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు మెయిన్ రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడిని కంట్రోల్ చేసేందుకు ఈ సూచనలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పరిధిలోని స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలు కూడా పరిస్థితులకు అనుగుణంగా ఆన్‌లైన్, వర్చువల్ తరగతులు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. విద్యార్థులు, చిన్నారులు ప్రతికూల వాతావరణంలో ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చూడటంతో పాటు అత్యవసర సేవలకు రహదారులపై సాఫీగా రాకపోకలు సాగేందుకు సహకరించాలని సైబరాబాద్ పోలీసులు కోరారు. వాతావరణ పరిస్థితులు, గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిగణనలోకి తీసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు జారీ చేసిన అడ్వైజరీలో పేర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థుల ప్రయాణ అవసరాలను తగ్గించడం ద్వారా రోడ్లపై రద్దీని కంట్రోల్ చేయవచ్చని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత, సాఫీగా ట్రాఫిక్ నిర్వహణ కోసం సంస్థలు, విద్యా సంస్థలు పోలీసులకు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# స్లేట్ పాఠశాలలో ముగిసిన మోడల్ యునైటెడ్ నేషన్ 3.0

## విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లక్ష్యం



**జన్నారం :** స్లేట్ హైస్కూల్ మరియు స్లేట్ సీబీఎస్ఈ పాఠశాలల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సెన్స్ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన మోడల్ యునైటెడ్ నేషన్ కార్యక్రమం ఆదివారం తో ఘనంగా ముగిసింది. సెప్టెంబర్ 18 నుంచి 20 వరకు స్టేట్ ఎక్సలెన్స్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ సదస్సులో 20 పాఠశాలల నుంచి విద్యార్థి ప్రతినిధులు దేశాల అనుకరణలు, సంక్షోభ పరిస్థితులపై కార్యక్రమాలు, పార్లమెంటరీ చర్చల్లో పాల్గొన్నారు. మొదటి రోజు కార్యక్రమాన్ని ముఖ్య అతిథి నవోదయ విద్యాలయ సమితి, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఎ. యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ప్రతినిధులుగా పలు జాతీయ, అంతర్జాతీయ విషయాలను అవగాహన చేసుకుని వాటిపై చర్చించారు. విద్యార్థి ప్రతినిధులు దౌత్య అనుకరణలు సంక్షోభ ప్రతిస్పందన కార్యక్రమాలు, పార్లమెంటరీ చర్చల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు ప్రధాన అంశాలను తీసుకున్నారు. లోక్ సభలో స్పీకర్ గా ఎ. సుప్రీత్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ గా ఎండి రయ్యాన్ వ్యవహరించారు. మొదటి రోజు వికసిత్ భారత్ పై చర్చ జరగగా ఈ చర్చలో నిర్మలా సీతారామన్, రాహుల్ గాంధీ, శశి థరూర్, నితిన్ గడ్కరీ, జైశంకర్ తదితర ఎంపీలను తలపించే విధంగా విద్యార్థులే ప్రతినిధులుగా వ్యవహరించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో చైర్ గా రాగుల అవినాష్, కో-చైర్ గా సాయి హర్షితలు వ్యవహరించి డ్రోన్ యుద్ధం మరియు రక్షణ సాంకేతికతపై ఆస్ట్రేలియా, ఇరాన్, ఇజ్రాయెల్, భారత్, స్విట్జర్లాండ్, యూకే, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధులు చర్చించారు రెండవ రోజు భారత్-పాకిస్తాన్ సరిహద్దు సంక్షోభ ప్రతిస్పందన కార్యక్ర మం నిర్వహించారు. రెండవ రోజు స్పైన్ భద్రత అంశంపై ఫ్రాన్స్ మరియు ఆస్ట్రేలియా ప్రతినిధుల మధ్య తీవ్ర వాదోపవాదం జరిగింది. యునెస్కోలో చైర్ గా మునజ్జా మరియం, కో-చైర్ గా టీ. సహస్రలు వ్యవహరించి వాతావరణ పరిరక్షణలో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని పరిశీలించారు. రష్యా, స్వీడన్, డెన్మార్క్, స్పెయిన్, మెక్సికో, ఉత్తర కొరియా, జపాన్, అమెరికా ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పాత్రలలో లీనమై కళ్ళకు కట్టినట్లుగా వారి వారి పాత్రల వ్యవహార శైలిని ప్రదర్శించారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులలో జాతీయ అంతర్జాతీయ అంశాలపై అవగాహన కల్పించినందుకు యజమాన్యానికి స్లేట్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ ప్రెస్ కమిటీ చైర్ సిజి ప్రశాంత్ డాక్యుమెంట్ చేసింది. ఈ కమిటీలో ఆర్. శర్మ, పి. ఎస్. సపుత, సాయి వెన్నెల, ఎస్. తోషిణి, ఎం. ప్రణవి సభ్యులుగా ఉన్నారు. ముగింపు కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఛైర్మన్ డా. ఎ. శ్రీకాంత్ రెడ్డి, ఎం. జి. భాస్కర్ రెడ్డి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతినిధులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్లీప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకుడు సుభాష్ రెడ్డి, స్లేట్ ఎక్సెన్స్ స్కూల్ ప్రిన్సిపల్ షిరీన్ ఖాన్ , స్లేట్ హై స్కూల్ ప్రిన్సిపల్ ప్రియా శివ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని యూనియన్లను అధికారిక సమావేశాలకు ఆహ్వానించాలి

**సేఫ్టీ సమావేశాల్లో పారదర్శకత పాటించాలి.. కార్మిక సమస్యలను పరిష్కరించాలి**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి**



**మంచిర్యాల :** సింగరేణి యాజ మాన్యం నిర్వహించే మైన్ స్థాయి, ఏరియా స్థాయి, కంపెనీ స్థాయి అధికారిక సమావేశాలకు గుర్తింపు పొందిన, ప్రాతినిధ్య సంఘాలతో సంబంధం లేకుండా అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లేబర్ కమిషనర్ నిర్వహించిన ఎన్నికలకు నిర్దేశించిన రెండేళ్ల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో యాజమాన్యం ఇకపై అన్ని యూనియన్లను సమానంగా పరిగణించి అధికారిక సమావేశాలకు ఆహ్వానించాలని అన్నారు. కార్మికుల సమస్యలపై సమగ్రంగా చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. ముఖ్యంగా డీజీఎంఎస్ అధికారులతో యాజమాన్యం నిర్వహించే సమావేశాలతో పాటు ఏరియా స్థాయిలో జరిగే బైపార్టీయేట్, ట్రైపార్టీయేట్ సమావేశాలకు అన్ని యూనియన్ల ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు. గుర్తింపు పొందిన లేదా ప్రాతినిధ్య సంఘాలకే పరిమితం కాకుండా ప్రతి కార్మిక సంఘానికి సమావేశాల్లో తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని యూనియన్లను సమావేశాలకు ఆహ్వానించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే అన్ని యూనియన్లు ఐక్యంగా సమావేశాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. డీజీఎంఎస్ అధికారులతో నిర్వహించే సమావేశాల్లో సింగరేణి సంస్థలో జరిగిన ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. ప్రమాదాల నివేదికలు, ప్రమాదాలకు దారితీసిన కారణాలు, యంత్రాల సామర్థ్యం, పని ప్రదేశాల్లో భద్రతా పరిస్థితులు తదితర అంశాలను వాస్తవ రూపంలో అధికారులకు తెలియజేయాలని అన్నారు. ప్రమాదాలకు సంబంధించిన కీలక వివరాలను కప్పిపుచ్చ కుండా వాస్తవాలను వెల్లడించాలని సూచించారు. యాజమాన్యం తనకు అనుకూలంగా ఉన్న సంఘాన్ని దగ్గర పెట్టుకుని సేఫ్టీ బైపార్టీయేట్, ట్రైపార్టీయేట్ సమావేశాలు నిర్వహించడం వల్ల క్షేత్రస్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలు పూర్తిస్థాయిలో చర్చకు రావడం లేదని రాజారెడ్డి అన్నారు. పని ప్రదేశాల్లో అవసరమైన పనిముట్ల కొరత, రక్షణ పరికరాల కొరత వంటి సమస్యలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నా యాజ మాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పని ప్రదేశాల్లో అవసరమైన రక్షణ పరికరాలు, పనిముట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ సింగరేణి సంస్థ లాభాలను ఇప్పటివరకు ప్రకటించకపోవడం సరికాదని అన్నారు. సంస్థ ఆర్థిక పరిస్థితి, లాభాల వివరాలను కార్మికులకు తెలియజేస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, వెంటనే సంస్థ లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరోవైపు కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతాలకు సంబంధించిన వివరాలను సకాలంలో అప్‌డేట్ చేయకపోవడం వల్ల కార్మికులు తమ సీఎంపీఎఫ్ వివరాల విషయంలో గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. ప్రతి కార్మికుడి సీఎంపీఎఫ్ ఖాతా వివరాలను సక్రమంగా అప్‌డేట్ చేసి, వారికి తమ ఖాతాలకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కార్మికుల భద్రత, సంక్షేమం, సీఎంపీఎఫ్, సంస్థ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల్లో యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిం చాలని తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. అన్ని యూనియన్లతో సమన్వయంతో వ్యవహరిస్తూ కార్మికుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్ రామగిరి రామస్వామి, కస్తూరి చంద్రశేఖర్, తోడే సుధాకర్, బోడకుంట శంకర్, వెంకట్ రెడ్డి, మెల్లం శ్రీధర్, మీడివెల్లి శ్రీనివాస్, సాయిళ్ల శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, వెంగల శ్రీనివాస్, సమ్మయ్య, అనిల్, భానేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24నే నిమజ్జనం



**హైదరాబాద్ :** గణేశోత్సవం ప్రారంభం కాగానే వినాయక నిమజ్జనం ఎప్పుడు చేస్తారు అనేది సర్వసాధారణంగా అడిగే ప్రశ్నలలో ఒకటి. కొందరు గణపతిని ఒకటిన్నర రోజులోపే నిమజ్జనం చేస్తే, మరికొందరు మూడవ, ఐదవ లేదా ఏడవ రోజు చేస్తారు. అయితే నవరాత్రులు పూజలందిస్తే తుదివీడ్కోలు అనంత చతుర్దశి రోజున జరుగుతుంది. 2026లో అనంత చతుర్దశి తేదీ సెప్టెంబర్ 24 , 25 తేదీ ఎప్పుడొచ్చింది? ఎందుకంటే సెప్టెంబర్ 24న చతుర్దశి ఆలస్యంగా ప్రారంభమవుతుంది. క్యాలెండర్ ప్రకారం, గణేష్ నిమజ్జనానికి ప్రధాన తేదీ 2026 సెప్టెంబర్ 25 శుక్రవారంతెలుగు పంచాంగం ప్రకారం భాద్రపద మాసం శుక్ల పక్ష చతుర్దశి సెప్టెంబర్ 24వ తేదీ రాత్రి 09:53 గంటలకు ప్రారంభమై, సెప్టెంబర్ 25వ తేదీ రాత్రి సుమారు 10:10 గంటలకు ముగుస్తుంది. సెప్టెంబర్ 24వ తేదీ సూర్యోదయం సమయానికి త్రయోదశి ఉంటుంది.. సెప్టెంబర్ 25వ తేదీన చతుర్దశి తిథి సూర్యోదయం, సూర్యాస్తమయానికి ఉంటుంది. అందుకే ఉదయించే తేదీని బట్టి అనంత చతుర్దశి వ్రతం, విష్ణు పూజ , పదవ రోజున చేసే గణేష్ నిమజ్జనం చేస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 25 తేదీన గణేష్ నిమజ్జనం. వివిధ నగరాల్లో సూర్యోదయం మరియు స్థానిక క్యాలెండర్ల కారణంగా, తేదీ ముగిసే సమయం ఒకటి లేదా రెండు నిమిషాలు మారవచ్చు. అయినప్పటికీ, పండుగ తేదీ మాత్రం సెప్టెంబర్ 25న మారదు.

గణేష్ నిమజ్జనానికి 2026కి శుభ సమయం

ఉదయం శుభ సమయం: ఉదయం 6:11 నుంచి 10:42 వరకు.

మధ్యాహ్నానికి శుభ సమయం: 12:13 జూఎ నుంచి 1:43 జూఎ వరకు.

సాయంకాల ముహూర్తం: సాయంత్రం 4:44 నుంచి 6:14 వరకు.

రాత్రి సమయం: రాత్రి 9:14 నుంచి 10:43 వరకు.

వీటిలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన సమయం ఉదయం 6:11 నుంచి 10:42 వరకు. బహిరంగ పండాల్‌ల వద్ద నిమజ్జన ఊరేగింపు సుదీర్ఘంగా ఉండటం వల్ల, సాయంత్రం లేదా రాత్రి సమయాన్ని కూడా ఎంచుకుంటారు. ముంబై, పూణే, నాగ్‌పూర్ లేదా ఇతర నగరాల్లోని చౌఘడియా సమయాలు కొన్ని నిమిషాల తేడాతో మారవచ్చు. అందువల్ల, స్థానిక పరిపాలన యంత్రాంగం నిర్దేశించిన సూర్యోదయం , నిమజ్జన సమయాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యం. నిమజ్జనానికి ముందు సాధారణ గణేశ పూజ చేయండి. బప్పాకు దూర్వా , ఎర్రని పువ్వులు, మోదకాలు లేదా ఇంట్లో తయారుచేసిన ప్రసాదాన్ని సమర్పించండి. అనంతరం, కుటుంబ సభ్యులందరూ కలిసి హారతి ఇవ్వండి. పూజ సమయంలో చేసిన ఏవైనా తప్పులకు క్షమాపణ కోరి, వచ్చే ఏడాది ఆయన తిరిగి రావాలని ప్రార్థించండి.

## బిజినెస్

# చంద్రశేఖరన్ నియామకం చెల్లుబాటు కాదు: టాటా ట్రస్ట్స్




దిల్లీ: టాటా గ్రూపులో ముసలం రోజురోజుకూ తీవ్రమవుతోంది. టాటా సన్స్ (ఘ్ఘు ంశీఅం) బోర్డు సమావేశంలో ఎన్. చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్ల కాలానికి ఛైర్మన్‌గా పునర్నియమిస్తూ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని, అది చెల్లుబాటు కాదని టాటా ట్రస్ట్స్ వాదిస్తోంది. ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్ల మెజారిటీ సమ్మతి అవసరం అని పేర్కొంది.

సెప్టెంబర్ 17న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో బోర్డు డైరెక్టర్లు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని ఆమోదించారు. అయితే, బోర్డులో అతిపెద్ద వాటాదారు అయిన టాటా ట్రస్ట్స్ ఈ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టాటా సన్స్‌లో సుమారు మూడింట రెండు వంతుల వాటా కలిగిన టాటా ట్రస్టులకు ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా.. చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు వ్యతిరేకంగా ఓటు వేశారు. బోర్డులోని టాటా ట్రస్టుల నామినీ అయిన వేణు శ్రీనివాసన్ మాత్రం చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు మద్దతు తెలిపారు.

బోర్డు సమావేశంలో ఎలాంటి ప్రతిష్టంభన లేదని టాటా ట్రస్ట్స్ పేర్కొంది. ట్రస్ట్స్ నామినేట్ చేసిన ఇద్దరు డైరెక్టర్లలో ఒకరు వ్యతిరేకంగా ఓటు వేశారు కాబట్టి తీర్మానం చట్టబద్ధంగా ఆమోదం పొందలేదని ఓ ప్రకటనలో పేర్కొంది. “టాటా సన్స్ బోర్డులో ఇద్దరు టాటా ట్రస్ట్స్ నామినీలు ఉన్నారు. ఇద్దరిలో మెజారిటీ అంటే ఇద్దరు. ఒకరు కాదు. సెప్టెంబర్ 17న ఒక డైరెక్టర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. అందువల్ల ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం టాటా ట్రస్టుల నామినీ డైరెక్టర్ల అనుకూల మద్దతు లభించలేదు. కాబట్టి తీర్మానం పూర్తిగా ఆమోదం పొందలేదు” అని టాటా ట్రస్ట్స్ పేర్కొంది. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66 శాతం వాటా ఉంది.

బోర్డు గణనతో సంబంధం లేదని, ఆర్టికల్స్ ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని టాటా ట్రస్ట్స్ చెబుతోంది. “ఓటు ఫలితం 4:1గా ఉన్నా లేదా ఇంకో సంఖ్య ఉన్నా సంబంధం లేదు. ఒక నిబంధనకు లోబడి తీర్మానం జరిగిందా? లేదా అనేది ముఖ్యం. తాజా ఉదంతంలో అలా జరగలేదు” అని ట్రస్ట్స్ పేర్కొంది. కాస్టింగ్ ఓటు వాదననూ టాటా ట్రస్ట్స్ తిరస్కరించింది. మొత్తం బోర్డు స్థాయిలో ఓట్లు సమానంగా వచ్చినప్పుడు మాత్రమే ఛైర్మన్ స్థానంలో నోయల్ టాటా కాస్టింగ్ ఓటు వాడుకలోకి వస్తుందని స్పష్టం చేసింది. మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ తొలగింపునకు సంబంధించిన వ్యాజ్యం సందర్భంగా టాటా సన్స్ ఇవే నిబంధనలను సమర్థించుకున్న విషయాన్ని ప్రస్తావించిందని టాటా ట్రస్ట్స్ గుర్తుచేసింది.

# ఈపీఎఫ్ వేతన పరిమితి పెరిగింది.. మరి బీమా మాటేంటి..?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) వేతన గరిష్ఠ పరిమితి నెలకు రూ.15,000 (బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్-డీఏ కలిపి) నుంచి రూ.25,000కు పెరిగిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు తగ్గట్టుగా ఈపీఎఫ్ సబ్‌స్క్రైబర్లకు ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ (ఈడీఎల్ఐ) స్కీం కింద అందే జీవిత బీమా ప్రయోజనాన్ని మాత్రం కేంద్రం పెంచలేదు. దీంతో ఉద్యోగ భవిష్య నిధి ఖాతాదారులు రూ.3.5 లక్షలదాకా బీమా కవరేజీని నష్టపోవాల్సి వస్తున్నది.




**ఈడీఎల్ఐ అంటే?**

ఈపీఎఫ్‌లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ అందే ఉచిత జీవిత బీమా సౌకర్యమే ఈడీఎల్ఐ. సర్వీస్‌లో ఉండగా మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు/నామినీలకు ఈ బీమా సొమ్ము అందుతుంది. ఈ బీమాకు ఉద్యోగి పనిచేస్తున్న సంస్థనే నెలనెలా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుంది. మొన్నటిదాకా ఇది గరిష్ఠంగా రూ.75 (నెలవారీ బేసిక్ పే, డీఏలో 0.5 శాతం)గా ఉన్నది. ఇప్పుడు రూ.125కు పెరిగింది. ఇటీవల ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి రూ.15,000 నుంచి రూ.25,000కు పెరుగడమే కారణం. అయినప్పటికీ మోదీ సర్కార్ మాత్రం ఈడీఎల్ఐ కవరేజీ పెంపు ఊసే ఎత్తడం లేదు.

ఇదీ సంగతి..

ప్రస్తుతం ఈడీఎల్ఐ ప్లాన్ కింద ఉద్యోగికి కనీస ఇన్సూరెన్స్ కవరేజీ రూ.2.5 లక్షలుగా, గరిష్ఠ బీమా రూ.7 లక్షలుగా ఉన్నది. ఉద్యోగి జీతం, ఈపీఎఫ్ బ్యాలెన్స్‌లపై ఇది ఆధారపడి ఉంటుంది. నిజానికి 2014కు ముందు ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి నెలకు రూ.6,500గానే ఉండేది. అప్పుడు ఈడీఎల్ఐ స్కీం ద్వారా బీమా ప్రయోజనం కూడా రూ.1.55 లక్షలే. 2014 సెప్టెంబర్‌లో వేతన గరిష్ఠ పరిమితి రూ.15,000కు పెరిగింది. అప్పుడే బీమాను కూడా రూ.6 లక్షలకు ప్రభుత్వం ప్రత్యేకంగా పెంచింది.

ఇక 2021 ఏప్రిల్‌లో బీమాను మాత్రమే సెపరేట్ నోటిఫికేషన్ ద్వారా రూ.7 లక్షలకు పెంచారు. అయితే ఇప్పటికీ అది అలాగే ఉన్నది. దీంతో ఇప్పుడు వేతన గరిష్ఠ పరిమితి రూ.10,000 పెరిగినందున, ఆ మేరకు బీమా ప్రయోజనాన్నీ పెంచాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ఒకవేళ పెంచితే గరిష్ఠ బీమా రూ.10.50 లక్షలకు చేరే వీలున్నది. లేకపోతే రూ.7 లక్షలకే పరిమితమై.. ఉద్యోగుల కుటుంబాలు రూ.3.50 లక్షలు కోల్పోవాల్సి వస్తుంది.

పొదుపునకు మద్దతివ్వాలి

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ఉద్యోగుల సంక్షేమం గురించేనని, ఇందులో ప్రయోజనాలు శ్రామికుల పొదుపునకు దోహదం చేస్తాయని పలువురు ఆర్థిక నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం దృష్ట్యా ఈడీఎల్ఐ బీమా కవరేజీని కూడా పెంచాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వారు సూచిస్తున్నారు. ఉద్యోగి మరణం తర్వాత వారి కుటుంబ సభ్యులకు అందే ఈ పరిహారం విషయంలో మోదీ సర్కార్ లెక్కలు వేయడం సరికాదని, వెంటనే ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితికి తగ్గట్టుగా ఈడీఎల్ఐ బీమా ప్రయోజనాన్నీ పెంచేలా ఓ నోటిఫికేషన్ విడుదల చేయాలని అంటున్నారు.

ఈడీఎల్ఐ బీమా లెక్కింపు ఇలా..

**రూ.15,000 (బేసిక్ పే, డీఏ)35=రూ.5.25 లక్షలు**

రూ.5.25 లక్షలుంరూ.1.75 లక్షలు (ఉద్యోగి పీఎఫ్ బ్యాలెన్స్ సగటు (గరిష్ఠంగా 3.5 లక్షలు)లో 50 శాతం లేదా గరిష్ఠంగా రూ.1.75 లక్షలు)=రూ.7 లక్షలు

నోట్: బీమా ప్రయోజనం అందే సమయంలో ఉద్యోగి పీఎఫ్ బ్యాలెన్స్ సగటు తక్కువగా ఉంటే అందులో 50 శాతాన్నే పరిగణనలోకి తీసుకుని చెల్లింపులుంటాయి. ఇల్లు, చదువు, ఆరోగ్య సమస్యలు తదితర అవసరాల నిమిత్తం చాలామంది తమ పీఎఫ్ సొమ్ము నుంచి పాక్షిక ఉపసంహరణలు చేసుకుంటున్నది చూస్తూనే ఉన్నాం. అలాగే బేసిక్ పే, డీఏ (డీఏ లేకపోతే బేసిక్ పే ఆధారంగానే) ఉద్యోగులందరికీ ఒకేలా ఉండవు. కనుక బీమా ప్రయోజనం కనిష్ఠంగా రూ.2.5 లక్షలు, గరిష్ఠంగా రూ.7 లక్షల మధ్య ఎంతైనా రావచ్చు.

పెరిగిన వేతన పరిమితి ప్రకారం ఈడీఎల్ఐ ప్రయోజనాన్ని పెంచితే..

రూ.25,000(బేసిక్ పే, డీఏ)35=రూ.8.75 లక్షలు

రూ.8.75 లక్షలుంరూ.1.75 లక్షలు=రూ.10.5 లక్షలు

# ఈ వారం ఐపీఓలు: 6 పబ్లిక్ ఇష్యూలు.. రూ.3,825 కోట్లు

ఇంటర్నెట్ డెస్క్: ఈ వారం కూడా దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఇష్యూ సందడి కొనసాగనుంది (బజూఏశీఎఱఅస్త్ర ఖ్రూాం). ఆరు కంపెనీలు దాదాపు రూ.3,825 కోట్లు నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఐపీఓకు వస్తున్నాయి. ఎలివేట్ క్యాంపసెస్, వర్మోరా గ్రానిటో వంటి కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఐపీఓ నిధులను మూలధన వ్యయం, వ్యాపార విస్తరణ, రుణాల చెల్లింపులు వంటి అవసరాల కోసం ఆయా కంపెనీలు వినియోగించనున్నాయి.
గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

**ఆరు ఐపీఓలు ఇవే..**

హిల్‌హౌస్ ఇన్వెస్ట్‌మెంట్ మద్దతు ఉన్న ఎలివేట్ క్యాంపసెస్ ఈ వారంలో వచ్చే అతిపెద్ద ఐపీఓ. రూ.2,100 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 23న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.343 -362గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు.

టైల్స్, బాత్‌వేర్ తయారీ కంపెనీ వర్మోరా గ్రానిటో రూ.708 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.140-148గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 22న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 24న ముగియనుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఏ-వన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్ రూ.405 కోట్ల నిధులను సమీకరించేందుకు ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.385-405గా నిర్ణయించింది. సెప్టెంబర్ 24న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 28న ముగియనుంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన ఆర్మీ ఇన్ఫోటెక్ రూ.300 కోట్ల నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఒక్కో షేరు ధర రూ.350-375గా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ తాజా షేర్లను మాత్రమే విక్రయించనుంది. ఈపీసీ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ స్వస్తిక ఇన్‌ఫ్రా రూ.161 కోట్లు నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ. 175-185గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. అద్రాయిట్ ఇండస్ట్రీస్ (ఇండియా) రూ.151 కోట్ల నిధుల సమీకరణతో సెప్టెంబర్ 23న ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ.126- 134గా కంపెనీ నిర్ణయించింది.

సెప్టెంబర్ 23న హీరో మోటార్స్, ఎస్ఎస్ రిటైల్స్, జిందాల్ సుప్రీం కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. సెప్టెంబరు 24 ఎన్ఎస్ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్టింగ్‌కు రానున్నాయి.

# టీమిండియా క్రికెటర్ సంచలన నిర్ణయం.. 18 ఏళ్ల తర్వాత వేరే జట్టుకు?

రంజీ ట్రోఫీ 2026-27 సీజన్ ప్రారంభానికి ముందు భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన సొంత జట్టు అయిన విదర్భతో 18 ఏళ్ల అనుబంధానికి వీడ్కోలు పలికాడు. రాబోయే దేశవాళీ సీజన్‌లో కొత్త జట్టు తరఫున బరిలోకి దిగేందుకు విదర్భ క్రికెట్ అసోసియేషన్ నుంచి ‘నో అబ్జెక్షన్ సర్టిఫికేట్’ తీసుకున్నాడు. ఈ విషయాన్ని ఉమేష్ స్వయంగా ధ్రువీకరించాడు. “ఈ సీజన్ నుంచి మరొక రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను. దీనికి సంబంధించి విదర్భ క్రికెట్ అసోసియేషన్ నుంచి ఎన్ఓసీ కూడా లభించింది” అని ఉమేశ్ పేర్కొన్నాడు. అయితే తానూ ఏ జట్టు తరఫున ఆడబోతున్నాడనే విషయాన్ని ఉమేష్ ఇంకా వెల్లడించలేదు. ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ కథనం ప్రకారం.. ఉమేష్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాల క్రికెట్ బోర్డులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

**18 ఏళ్ల ప్రయాణానికి ముగింపు**

2008-09 సీజన్‌లో విదర్భ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఉమేష్.. రెడ్ బాల్ క్రికెట్‌తో పాటు వైట్ బాల్ ఫార్మాట్‌లోనూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే భవిష్యత్తులో జట్టులో తన పాత్ర




ఏమిటనే దానిపై విదర్భ సెలెక్టర్లు స్పష్టత ఇవ్వకపోవడమే అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడు చివరగా విదర్భ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025-26లో ఆడాడు. ఈ టోర్నీల్లో 4 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో మాత్రం ఆఖరిసారిగా అక్టోబర్ 2024లో నాగ్‌పూర్‌లో ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లోనే ఆడాడు. ఆ తర్వాత అతడు రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు.

## షెఫాలీ శతక మోత ఫైనల్లో టీమిండియా

**నిషిన్ :** డిఫెండింగ్ చాంపియన్ భారత మహిళా క్రికెట్ జట్టు ఆసియాడ్‌లో మరోసారి పసిడి పోరుకు సిద్ధమైంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన రెండో సెమీ ఫైనల్స్‌లో షెఫాలీ వర్మ (49 బంతుల్లో 3 ఫోర్లు, 9 సిక్స్‌లతో 100 నాటౌట్) అజేయ శతక గర్జన చేయగా టీమిండియా 114 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. షెఫాలీకి తోడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (40), స్మృతి మంధాన (37) ధనాధన్ ఆటతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లకు 4 వికెట్ల నష్టపోయి 195 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనలో బంగ్లా 15.4 ఓవర్లకు 81 రన్స్‌కే కుప్పకూలింది. ఓపెనర్ దిలారా అక్తర్ (27) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ (3/7), శ్రీచరణి (2/7) స్పిన్ మాయకు తోడు నందని శర్మ (3/25) తన పేస్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను క్రీజులో నిలువనీయలేదు. మరో సెమీస్‌లో శ్రీలంక.. పాకిస్థాన్‌ను ఓడించి ఫైనల్ చేరింది. మంగళ వారం ఇదే వేదికలో భారత్, శ్రీలంక ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. 1 టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధాన (4,788) సుజీ బేట్స్ (4,758) ను అధిగమించి ఈ ఫార్మాట్‌లో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచింది.




## స్పోర్ట్స్

# ఆస్ట్రేలియాను వణికించిన జింబాబ్వే.. ఒక్క వికెట్ తేడాతో




హరారే వేదికగా జింబాబ్వే-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో వన్డే అభిమానులను ఆఖరి వరకు మునివేళ్లపై నిలబెట్టింది. చివరి వరకు నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఒక్క వికెట్ తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 272 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కంగారూలకు జింబాబ్వే బౌలర్లు చుక్కలు చూపించారు. జోష్ ఇంగ్లిస్ (103) సెంచరీతో కదం తొక్కినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ఆసీస్ కష్టాల్లో పడింది. ఒకానొక దశలో 232 పరుగులకే 8 వికెట్లు కోల్పోవడంతో ఆసీస్‌కు ఓటమి తప్పదని అంతా భావించారు. ఈ సమయంలో 9వ స్థానంలో క్రీజులోకి వచ్చిన పేసర్ నాథన్ ఎల్లిస్ (36 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. చివరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 9 పరుగులు అవసరం కాగా.. ఎల్లిస్ తొలి బంతికే సిక్స్ బాది విజయాన్ని ఖాయం చేశాడు. కాగా 49వ ఓవర్‌లో ఎల్లిస్ ఇచ్చిన క్యాచ్‌ను మధెవెరే జారవిడవడమే జింబాబ్వే ఓటమికి కారణమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ 4 వికెట్లతో రాణించాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ సికందర్ రాజా (81 నాటౌట్), క్రైగ్ ఎర్విన్ (59), ఇన్నోసెంట్ కైయా (55) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 3, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.



# ‘కదిరి కాళిదాస్’.. ‘కాకా’ నుంచి మెగాస్టార్ క్రేజీ అప్‌డేట్!

మెగాస్టార్ చిరంజీవి మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కాకా’ ‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించి లీక్స్ ఇచ్చాడు చిరంజీవి. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, స్టేజ్ పై సరదాగా మాట్లాడుతూ తన పాత్రకు సంబంధించి కొన్ని ఆసక్తికర హింట్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో ఆయన ‘కదిరి కాళిదాస్’ అలియాస్ ‘సత్యం’ అనే విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. పైకి సాధారణ ప్రజలకోసం ఓ ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేసే సాధారణ వ్యక్తిలా సత్యం కనిపిస్తారని, కానీ తెరవెనుక అండర్‌వాల్డ్‌ను శాసించే శక్తిగా ‘కదిరి కాళిదాస్’ రూపంలో ఆయన అసలు నిజస్వరూపం బట్టబయలవుతుందని సమాచారం.వీశీజఱవం ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళీ నటి అనస్వర రాజన్ చిరంజీవి కూతురు ‘అమ్ములు’ పాత్రలో నటిస్తుండగా, ఆమె మెడిసిన్ చదివే విద్యార్థినిగా కనిపించనుంది. వీరిద్దరి మధ్య నడిచే ఎమోషనల్ బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించడంతో పాటు సినిమాకే హైలైట్‌గా మారుతుందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈ పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ పక్కా ప్రణాళికతో సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ కూడా రానుండటంతో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# అడవి నేపథ్యంలో వైల్డ్ యాక్షన్‌తో సత్యదేవ్.. ‘సమవర్తి’ టీజర్ రిలీజ్

వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ ‘సమవర్తి’. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో ‘మహాదేవ్’ అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే “ఈసారి మిస్ అవ్వదు” అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి.తెలంగాణ వార్తలు అడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

# ‘ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’.. రష్మిక యాక్షన్ టీజర్



టాలీవుడ్ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ మూవీ మైసా. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్‌లో రష్మిక లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ‘అలసిపోయాను.. ఆగిపోయాను.. ఓడిపోయాను’ అనే రష్మిక డైలాగ్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది. ఈ టీజర్ చూస్తుంటే తనకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసే మహిళ పాత్రలో రష్మిక కనిపించనున్నట్లు తెలుస్తోంది. ‘యుద్ధానికి ఆయుధమంటే భయం కానీ.. ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’ అనే డైలాగ్ మైసాపై మరింత ఆసక్తి పెంచుతోంది. రష్మిక ఫైట్ సీన్స్ చూస్తుంటే ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బేజోయ్ సంగీతమందిస్తున్నారు.




# ఎమోషన్... థ్రిల్

దినేష్ తేజ్, దశ్విక .కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం. ‘తత్వం’. అర్జున్ కోల దర్శకత్వంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటి నిర్మించిన ఈ చిత్రం అక్టోబరు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా అర్జున్ కోల మాట్లాడుతూ -- “మన చుట్టూ జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈ కథను తయారు చేసుకున్నాను. వంశీగారి ‘అన్వేషణ’ సినిమా తరహాలో ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా ఇది. ఈ చిత్రంలోని ఓ ట్విస్ట్ ప్రేక్షకులకు షాకింగ్‌గా ఉంటుంది” అని చెప్పారు. “మంచి ఎమోషనల్ థ్రిల్లర్ సినిమా ఇది” అన్నారు నిర్మాతలు. ఈ సినిమాకు సంగీతం: చేతన్ భరద్వాజ్.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967